PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

మంగళవారం 02-12-2025 | పేజీలు : 8 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 91 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

# పరిశోధన రంగంలో భారత్ దూసుకుపోతోంది: మోదీ



- పరిశోధన రంగంలో భారత్ వేగంగా దూసుకుపోతోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.
- యువత తమ శక్తి, సంకల్పంతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు.
- మహిళల అంధుల క్రికెట్ జట్టు ప్రపంచకప్ గెలిచి చరిత్ర సృష్టించిందని ప్రశంసించారు.
- గత 11 ఏళ్లలో విజ్ఞానం, క్రీడలు, సేవా రంగాల్లో యువత అద్భుత ప్రతిభ కనబరిచారు.
- స్టార్టప్ ఇండియా, స్కిల్ ఇండియా వంటివి 'వికసిత్ భారత్' కలను సాకారం చేస్తాయని తెలిపారు.

దిల్లీ: పరిశోధన రంగంలో భారత్ దూసుకుపోతోందని ప్రధాని మోదీ అన్నారు. ప్రపంచంలో ఏదైనా సాధించే సత్తా భారత్‌కు ఉందన్నారు. మన్ కీ బాత్ 128వ ఎపిసోడ్‌లో ప్రధాని ప్రసంగించారు. మన యువత అసమాన శక్తి, బలమైన సంకల్పంతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోందని పేర్కొన్నారు.

పేజి 2లో

## ఏ320 విమానాల్లో సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ చేసుకొన్న భారతీయ ఎయిర్‌లైన్స్ సంస్థలు: డీజీసీఏ

- భారతీయ ఎయిర్‌లైన్స్ సంస్థలు వినియోగిస్తున్న ఎయిర్‌బస్ ఏ320 విమానాల్లో సాఫ్ట్‌వేర్ సమస్యను పరిష్కరించినట్లు డీజీసీఏ ప్రకటించింది.
- దేశంలో ఉన్న మొత్తం 338 ఏ320 విమానాల్లో.. ప్రస్తుతం విధుల్లో ఉన్న 323 విమానాలకు సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ పూర్తయ్యింది.



2లో

## నేషనల్ హెరాల్డ్ కేసులో రాహుల్, సోనియాపై కొత్త ఎఫ్ఐఆర్



దిల్లీ: నేషనల్ హెరాల్డ్ కేసు లో దిల్లీ ఈవోడబ్ల్యూ కాంగ్రెస్ అగ్రనేతలపై సహా మరికొందరిపై కొత్త ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఇచ్చిన సమాచారంతో ఎఫ్ఐఆర్‌లో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలతో పాటు మరో ఆరుగురిపై నేరపూరిత కుట్ర అభియోగాలు నమోదు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. పేజి 2లో

## 'సర్' గడువు ఏడు రోజులు పొడిగించిన ఈసీ



ఓటరు జాబితాల ప్రత్యేక ముమ్మర సవరణ (ఎస్ఐఆర్) గడువును 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో మరో ఏడు రోజులు పొడిగిస్తూ ఈసీ నిర్ణయం తీసుకొంది. ఓటర్లు తమ పేర్లను ఎలక్టోరల్ రోల్స్‌లో తనిఖీ చేసుకొనేందుకు వీలుగా ఈ నిర్ణయం తీసుకొంది. పేజి 2లో

## మూడు జిల్లాలకు రెడ్ ఎలర్ట్



2లో

- బంగాళాఖాతంలో కొనసాగుతున్న దిత్వా తుపాను
- పలు జిల్లాలకు భారీ నుంచి అత్యంత భారీ వర్ష సూచన


## గత అనుభవాల పాఠాలతో భవిష్యత్తు ప్రణాళికలు: సీఎం రేవంత్‌రెడ్డి




హైదరాబాద్: గత అనుభవాల నుంచి నేర్చుకున్న పాఠాలతో భవిష్యత్తు ప్రణాళికలు రూపొందించామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. సచివాలయంలో సీఎం, మంత్రులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. అద్భుత పాలసీని జాతికి అంకితం చేస్తున్నట్టు చెప్పారు. బలమైన ఆర్థిక రాష్ట్రంగా నిలదొక్కుకునేందుకు విజన్ డాక్యుమెంట్ తయారు చేసినట్టు పేర్కొన్నారు.

2 లో

## తెలంగాణలో 66 సివిల్ జడ్జి పోస్టుల భర్తీకి నోటిఫికేషన్



వివరాలు 2 లో..

## హుస్నాబాద్‌ను ఉత్తర తెలంగాణ కోనసీమగా తీర్చిదిద్దుతాం: మంత్రి పొన్నం



- ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళా సంఘాలకు బస్సులు పంపిణీ చేయనున్నారు.
- విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేస్తారు.
- హైదరాబాద్ నుంచి హుస్నాబాద్‌కు ఎక్స్‌ప్రెస్ బస్సులు ప్రారంభిస్తారు.

హుస్నాబాద్: హుస్నాబాద్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా, ఉత్తర తెలంగాణ కోనసీమగా తీర్చిదిద్దుతామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. డిసెంబర్ 3న హుస్నాబాద్‌లో జరిగే బహిరంగ సభకు సీఎం రేవంత్‌రెడ్డి హాజరుకానున్న నేపథ్యంలో సభా స్థలిని పరిశీలించిన మంత్రి పొన్నం..

పేజి 2లో

## నెక్లెస్ రోడ్‌లో 'సంవిధాన్ శక్తి' పేరిట రన్




2లో

## 'మా ఓటు అమ్మబడదు'.. సిద్దిపేట జిల్లాలో యువకుల వినూత్న ప్రచారం



2లో

# దిత్వా తుపాను.. సాయం కోసం చేసే కాల్స్‌కు వెంటనే స్పందించాలి: హోంమంత్రి అనిత

అమరావతి: దిత్వా తుపానుపై సచివాలయంలో హోంమంత్రి అనిత సమీక్ష నిర్వహించారు. నెల్లూరు, తిరుపతి, కడప, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. తుపాను నేపథ్యంలో ఇవాళ, రేపు అధికారులు మరింత అలర్ట్‌గా ఉండాలని హోం మంత్రి సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని, ప్రాణనష్టం లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.సహాయం కోసం కంట్రోల్ రూమ్‌కు వచ్చే కాల్స్‌కు వెంటనే స్పందించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రమాదాలు జరిగే అవకాశాలున్న ప్రాంతాల్లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులను నియమించాలని దిశానిర్దేశం చేశారు. ఈదురు గాలుల ధాటికి విరిగిన కొమ్మలు, హోర్డింగ్స్ వంటివి వెంటనే తొలగించే ఏర్పాట్లు చేయాలని సూచించారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగితే వెంటనే పునరుద్ధరణ చేయాలని తెలిపారు. అన్ని ముందస్తు చర్యలు తీసుకున్నామని కలెక్టర్లు మంత్రికి వివరించారు. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను అవసరమైతే పునరావాస కేంద్రాలకు తరలించడానికి కూడా ఏర్పాట్లు చేశామన్నారు.



- తుపాను నేపథ్యంలో ఇవాళ, రేపు అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.
- ప్రాణనష్టం జరగకుండా చూడడమే ప్రధాన బాధ్యత అని స్పష్టం చేశారు.
- కంట్రోల్ రూమ్‌కు వచ్చే సహాయక కాల్స్‌పై తక్షణమే స్పందించాలని ఆదేశించారు.
- ప్రమాదకర ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఉంచాలని, విరిగిన చెట్లు, హోర్డింగ్స్‌ను వెంటనే తొలగించాలని తెలిపారు.

# సంపాదకీయం

## టెంబా టీమ్ దక్షిణాఫ్రికా క్రికెట్‌కు జేజేలు

నేను చదివిన అత్యుత్తమ స్పోర్ట్స్ పుస్తకాలలో ఒకటి జాన్ కార్లిన్ రాసిన 'ప్లేయింగ్ ది ఎనిమీ: నెల్సన్ మండేలా అండ్ ది గేమ్ దట్ మేడ్ ఎ నేషన్'. దక్షిణాఫ్రికా ఆతిథ్యమివ్వడంతో పాటు విజయం సాధించిన చరిత్రాత్మక 'రగ్బీ వరల్డ్ కప్%–1995' గురించిన విపుల కథనమిది. రగ్బీ అనేది దక్షిణాఫ్రికాలో అమానుష జాతి వివక్షా వ్యవస్థకు కారకులైన జాత్యహంకార, ఆధిపత్యవాద ఆఫ్రికానర్ల(దక్షిణాఫ్రికాలో నివసించే డచ్ మూలాలున్న శ్వేతజాతి సమూహం) ఆట. మనకు నమ్మడానికి కష్టంగా అనిపించే ఓ వ్యక్తి, ఆ ఆటకు అభిమానిగా ఉన్నారు. ఆయన ఎవరో కాదు, నెల్సన్ మండేలా! ఆఫ్రికానర్ల వివక్షాపూరిత పాలనలో దశాబ్దాల పాటు జైలులో మగ్గిపోయిన మండేలా రగ్బీకి ఎలా అభిమాని అయ్యారనే విషయాన్ని కార్లిన్ చాలా సున్నితంగా వివరించారు. జైలు నుంచి విడుదలైన తరువాత దక్షిణాఫ్రికా అధ్యక్షుడుగా మండేలా ఎన్నికయ్యారు. దేశాధ్యక్షుడి హోదాలో ఆయన శ్వేతజాతీయుల ప్రాబల్యంలో ఉన్న రగ్బీ టీమ్‌కు అనధికారిక చిహ్నం (మస్కట్) అయ్యారు. టీమ్ కెప్టెన్ ఆఫ్రికానర్ అయిన ఫ్రాంకోయిస్ పియెనార్‌తో ఆయన ప్రత్యేక స్నేహ సంబంధాలు నెలకొల్పుకున్నారు.

కార్లిన్ పుస్తకం (దీని ఆధారంగా నిర్మించిన 'ఇన్విక్ట్' అనే ఫీచర్ ఫిల్మ్‌లో మండేలాగా మోర్గాన్ ఫ్రీమన్ నటించారు) రగ్బీ ఆటను దాని సామాజిక, రాజకీయ సందర్భంతో చక్కగా మేళవించింది. మహోన్నత దార్శనిక నేత అయిన నల్లజాతి రాజకీయవేత్త, పక్షపాత రహితంగా ఆలోచించే శ్వేతజాతి క్రీడాకారుల మధ్య సన్నిహిత స్నేహ సంబంధాలు– గతంలో పరస్పర విరోధులుగా ఉన్న వేర్వేరు జాతి సమూహాలను ఎలా సమైక్యపరిచాయో సవివరంగా వెల్లడించింది. క్రికెట్ గ్రౌండ్స్‌లో అత్యంత పవిత్రమైనది, ప్రతిష్ఠాత్మకమైనదిగా భావించే 'లార్డ్స్'లో దక్షిణాఫ్రికా జట్టు ఈ ఏడాది 'వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్' (డబ్ల్యూటీసీ)ను గెలుచుకున్న సందర్భంలో కార్లిన్ పుస్తకాన్ని జ్ఞాపకం చేసుకున్నాను. ఈ క్రికెట్ విజయానికి 1995 నాటి రగ్బీ విజయానికి ఉన్న చారిత్రక ప్రాధాన్యం గానీ, సామాజిక ప్రభావం గానీ లేవు. ఇది పూర్తిగా క్రికెట్ విజయం. అయినప్పటికీ ఇది, జాతీయవాద ఆర్భాటాలు, ఉన్మాదాలు లేని క్రికెట్ ప్రేమికులకు ఎల్లెడలా ఎనలేని ఆనందోత్సాహాలను ఇచ్చింది. ఇందుకొక కారణమున్నది. తమను తాము క్రికెట్ ప్రపంచ గొప్ప అగ్రత్రయంగా భావించుకునే ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, భారత్‌లు– దక్షిణాఫ్రికా క్రికెటర్లు అంతగా గౌరవించదగినవారు కాదని విశ్వసించడం కద్దు. ఈ మూడు దేశాలు వారికి రెండు లేదా మూడు టెస్ట్‌ల సిరీస్ కంటే ఎక్కువ ఇచ్చేవి కావు. దక్షిణాఫ్రికా తన డబ్ల్యూటీసీ విజయాన్ని డిఫెండింగ్ ఛాంపియన్స్ ఆస్ట్రేలియాపై సాధించడం నన్ను ఎంతో ఉద్వేగపరిచింది. అందునా విజేత జట్టుకు నల్లజాతీయుడు అయిన టెంబా బవుమా నేతృత్వం వహించడం నాకు ప్రత్యేకంగా అమితానందాన్ని కల్పించింది. జట్టును విజయానికి నడిపించడంతో పాటు జాతిపరంగా వైవిధ్య నేపథ్యాలు ఉన్న 11 మంది ఆటగాళ్లు విజయానికి పోరాడేలా చేయడంలో బవుమా వ్యవహరించిన తీరు ప్రశంసార్హమైనది.

డబ్ల్యూటీసీ ఫైనల్‌ను దాదాపు పూర్తిగా టెలివిజన్‌లో వీక్షించాను. అది టెస్ట్ క్రికెట్ కావడం ఒక కారణమైతే, దక్షిణాఫ్రికా జటిల చరిత్రలో నాకు ఎంతో కాలంగా ఆసక్తి ఉండడం మరొక కారణం. ఎయిడెన్ మార్‌క్రమ్, టెంబా బవుమాలు తమ పరుగుల వేటను జయప్రదంగా పూర్తి చేయడాన్ని చూసిన తరువాత ఎంతో సంతృప్తితో ఆనందంతో భోంచేసి నిద్రపోయాను. ఆ మరుసటి ఉదయం నా ఫోన్‌పై వార్తలు చూసినప్పుడు క్రితం రాత్రి నేను పొందిన ఆనందోత్సాహాల అనుభూతులు ఒక్కసారిగా రోతపుట్టే తీరులో అణగారిపోయాయి.. సౌందర్యపరంగా, రాజకీయంగా అవి ఉల్లంఘునకు గురయ్యాయి. ఈ నా చేదు అనుభవాన్ని మరికొంచెం వివరిస్తాను. డబ్ల్యూటీసీ ఫైనల్‌ను గౌరవించే పేరిట అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఒక వీడియోను సామాజిక మాధ్యమాలలో పెట్టింది. అందులో ప్రధాన పాత్రలు వహించింది టెంబా, ఆయన సహచర ఆటగాళ్లు అనుకుంటున్నారా? కానేకాదు. మరి ఎవరో ఊహించగలరా? జై షా! అవును, ఐసీసీ అధ్యక్షుడు. 45 సెకన్ల ఆ వీడియోలో కన్పించే 23 షాట్‌లలో 11 పూర్తిగా షాను ఒక స్టార్‌గా చూపిస్తున్నవేనని ఒకరు లెక్క వేశారు. క్రికెట్ బ్యాట్‌ను ఎలా పట్టుకోవాలో లేదా 22 గజాల పిచ్‌పై ఎలా బౌలింగ్ చేయాలో జై మహాశయునికి తెలీదు. అయితే ఆయన ఐసీసీ అధ్యక్షుడు కదా. ప్రపంచ క్రికెట్‌ను సమర్థంగా నడిపిస్తున్నది బీసీసీఐ (భారత క్రికెట్ నియంత్రణ మండలి). మరి బీసీసీఐని (తద్వారా ఐసీసీని) అమోఘంగా నడిపిస్తున్నది భారతీయ జనతా పార్టీ. బీజేపీలో (ఆ కారణంగా భారత్‌లో) అత్యంత శక్తిమంతుడైన రెండవ వ్యక్తి జై షా తండ్రి.

బవుమా, మార్‌క్రమ్, రబాడ, మహరాజ్, తదితర దక్షిణాఫ్రికా జట్టు సభ్యుల విజయోత్సాహాన్ని ఒక భారతీయ రాజకీయవేత్త కుమారుడి వినయరాహిత్యం, మొరటుతనం, తనను తాను గొప్ప చేసుకునే స్వభావం భగ్నం చేసింది, భ్రష్టపరిచింది. జై షా తీరును అనేక మంది ఆక్షేపించారు. అయితే బీసీసీఐ పెత్తందారులు చాలా కాలంగా దక్షిణాఫ్రికా క్రికెటర్లను చులకనగా చూస్తున్న తీరుతెన్నులకు జై షా అభ్యంతరకర వ్యవహారం కేవలం పరాకాష్ఠ మాత్రమే అన్న వాస్తవాన్ని మనం విస్మరించకూడదు. దక్షిణాఫ్రికాలో ఇండియా 2012లో మూడు టెస్ట్‌ల సిరీస్‌లో ఆడవలసి ఉంది. వెస్టిండీస్‌తో ఒక సిరీస్‌ను హడావుడిగా ముంబైలో ఏర్పాటు చేశారు. కారణమేమిటి? సచిన్ టెండూల్కర్ తన 200వ టెస్ట్ మ్యాచ్‌ను ముంబైలో ఆడే వీలు కల్పించేందుకే. 2025 సంవత్సరాంతంలో కూడా మన దేశంలో పర్యటించిన దక్షిణాఫ్రికా జట్టుకు రెండే రెండు టెస్ట్‌ల సిరీస్ ఇచ్చారు. ఇది దక్షిణాఫ్రికా క్రికెటర్లను తక్కువగా చూడడమే కాదూ? రెండే రెండు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌ను ఆఫర్ చేసినా టెంబా, ఆయన సహచర ఆటగాళ్లు 'మేము వచ్చాము, మేము ఆడాము, మేము గెలిచాము' అన్న వీరోచిత రీతిలో విజయం సాధించారు. భారతీయ స్పిన్నర్స్‌కు తోడ్పడే విధంగా ఉండే కోల్‌కతా పిచ్‌పై దక్షిణాఫ్రికా ఆటగాళ్లు మన జట్టు కంటే మెరుగ్గా బౌలింగ్, బ్యాటింగ్ చేశారు. ముఖ్యంగా కెప్టెన్ బవుమా తన శక్తియుక్తులు అన్నిటినీ వినియోగించి ఆడారు. గౌహతిలో ఆడిన రెండో టెస్ట్‌లో కూడా టెంబా, ఆయన సహచరులు దీటుగా ఆడారు. ముఖ్యంగా మార్కో యాన్సెన్ మన జట్టుపై సంపూర్ణ ఆధిపత్యాన్ని సాధించారు.

అంతర్జాతీయ రగ్బీలో 1995 దక్షిణాఫ్రికా సంవత్సరమైతే అంతర్జాతీయ క్రికెట్‌లో 2025 దక్షిణాఫ్రికా సంవత్సరం, సందేహం లేదు. ఐదు రోజుల క్రికెట్ మ్యాచ్ చాలా కష్టమైన క్రీడ. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లు గెలవడమనేది టీ20, వన్‌డే, టెస్ట్ మ్యాచ్‌లలో గెలవడం కంటే గొప్ప క్రీడా విజయంగా పరిగణన పొందుతోంది. ఐసీసీ ట్రోఫీని గెలుచుకున్న దక్షిణాఫ్రికా క్రీడాకారులు మన దేశానికి వచ్చారు. మిగతా ప్రపంచం మొత్తం మీద కంటే అధిక క్రికెటర్లు, అత్యధిక క్రికెట్ అభిమానులు ఉన్న మన దేశంలో టీమ్ ఇండియాతో పోటీపడటమనేది ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ లాంటి దేశాలకే చాలా కష్టంగా ఉంటుంది. అటువంటిది దక్షిణాఫ్రికా ఆటగాళ్లు చరిత్ర, పరిస్థితులను ధిక్కరిస్తూ రెండు టెస్టులలోను గొప్పగా ఆడి, మన జట్టును చిత్తుగా ఓడించారు.

ఈ అనూహ్య ఓటమి భారతీయ క్రికెట్ అభిమానులను ఎనలేని ఆందోళనకు గురి చేసింది. 'తమ పోటీదారుల కంటే తమకే బాగా తెలిసిన పిచ్‌పై మన జట్టు అంత ఘోరంగా ఎందుకు ఓడిపోయింది?' అని అసంఖ్యాక అభిమానులు మథనపడ్డారు. స్వదేశంలోని పిచ్‌లపై అసాధారణ రికార్డులను సాధించిన సర్ఫరాజ్ ఖాన్‌ను ఎందుకు టీమ్ ఇండియాలో చేర్చలేదు అని ఎంతోమంది ఆశ్చర్యం వ్యక్తం చేశారు. కోచ్ గౌతమ్ గంభీర్‌కు ఉద్వాసన చెప్పనున్నారా అని కూడా చాలామంది ఊహాగానం చేశారు. ఐపీఎల్ మ్యాచ్‌ల పట్ల మితిమీరిన మక్కువ మూలంగా టెస్ట్ క్రికెట్‌లో మనం సమర్థంగా పోటీపడలేకపోతున్నామా? అని మెరుగైన అవగాహన ఉన్న అభిమానులు ప్రశ్నించారు. దక్షిణాఫ్రికా క్రికెటర్లకు బీసీసీఐ సరైన గుర్తింపు, సమున్నత గౌరవం ఇవ్వడంలో ఇప్పటికే క్షమార్హం కాని రీతిలో చాలా జాప్యం జరగలేదా?

## నెక్లెస్ రోడ్‌లో 'సంవిధాన్ శక్తి' పేరిట రన్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: నగరంలోని నెక్లెస్ రోడ్‌లో 'సంవిధాన్ శక్తి' పేరిట రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నగేష్ భీమపాక పాల్గొన్నారు. ఏక్ నయా దిశ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 3%ఖ, 5ఖ% రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా జస్టిస్ నగేశ్ భీమపాక మాట్లాడారు. "మీ పేరు ఒకసారి ఎఫ్ఐఆర్‌లో నమోదైతే మీ బంగారు భవిష్యత్ నాశనం అవుతుంది. భవిష్యత్ బంగారుమయం చేసుకోవాలంటే చెడు వ్యసనాలకు దూరం ఉండాలి. డ్రగ్స్ పెడ్లర్‌గా యువతను మార్చడమే లక్ష్యంగా కొన్ని ముఠాలు ఉంటాయి. యువత వాటి బారిన పడొద్దు. మెడిటేషన్ చేస్తే అన్ని డ్రగ్స్‌ను మించిన కిక్ ఉంటుంది. చిన్నపిల్లలకు కూడా డ్రగ్స్ అలవాటు చేస్తున్న వారిని చూస్తే ఆందోళన కలుగుతోంది. పిల్లలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలి" అని అన్నారు.

## 'మా ఓటు అమ్మబడదు'.. సిద్దిపేట జిల్లాలో యువకుల వినూత్న ప్రచారం

మొదటి పేజీ తరువాయి

తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఓటు అమ్మొద్దు.. ఓటు కొనద్దు.. అంటూ కొందరు యువకులు చేస్తున్న ప్రచారం స్థానికంగా అందర్నీ ఆలోచింపజేస్తుంది. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం గాంధీనగర్‌లో గ్రామపంచాయతీ ఎన్నికల వేళ యువత వారి ఇంటి ముందు ఫ్లెక్సీలను ఏర్పాటు చేసుకున్నారు. 'ఓటు.. రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు, ఆ ఓటుని మేము అమ్ముకోము. మా ఓటు విలువైనది.. అమ్మబడదు" అని ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఓటు విలువను ప్రజలకు తెలియజేసేందుకే ఈ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశామని యువకులు తెలిపారు. గ్రామంలో సర్పంచి అభ్యర్థులు ఎవరైనా డబ్బులు, మద్యం ఇస్తే తమ కుటుంబ సభ్యులు ఎవరూ తీసుకోరని తెలిపారు. ఒకవేళ ఎవరైనా ఇస్తున్నారని తెలిస్తే వారిని కూడా అడ్డుకుంటామని చెబుతున్నారు. ఓటును అమ్ముకుంటే ప్రశ్నించే హక్కు కోల్పోతామని, రాబోయే ఐదేళ్లు గ్రామ అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. విద్యావేత్తలు, రాజకీయ అనుభవం కలిగిన వారు, యువతకు గ్రామ సర్పంచిగా అవకాశం కల్పిస్తామని తెలిపారు.

## మూడు జిల్లాలకు రెడ్ ఎలర్ట్

మొదటి పేజీ తరువాయి

విశాఖపట్నం: నైరుతి బంగాళాఖాతంలో దిత్వా తుపాను కొనసాగుతున్న నేపథ్యంలో శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాలకు వాతావరణ విభాగం రెడ్ ఎలర్ట్ జారీ చేసింది. శనివారం మధ్యాహ్నానికి కరైకల్‌కు ఆగ్నేయంగా 120 కిలోమీటర్లు, పుదుచ్చేరికి దక్షిణ–ఆగ్నేయంగా 220, చెన్నైకి దక్షిణంగా 330 కి.మీ. దూరంలో కేంద్రీకృతమై ఉంది. ఇది ఉత్తర–వాయవ్య దిశగా కదులుతూ ఆదివారం ఉదయానికి ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ కోస్తా తీరాలకు చేరువగా రానుందని ఐఎండీ పేర్కొంది. తుపాను ఉత్తర–వాయవ్య దిశగా కదిలే క్రమంలో ఆదివారం తెల్లవారుజామున తమిళనాడు– పుదుచ్చేరి తీరానికి 60 కి.మీ., సాయంత్రానికి 25 కి.మీ. సమీపానికి రానుంది. ఇది తీరం దాటే అవకాశం లేదని, తీరం వెంబడి కదులుతూ సముద్రంలోనే బలహీనపడుతుందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ఆదివారం సాయంత్రం వరకు తుపాను తీవ్రత కొనసాగి, తర్వాత వాయుగుండంగా బలహీనపడుతుందని అంచనా వేస్తున్నారు.

**పలు ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు**

తుపాను ప్రభావంతో రాబోయే మూడు రోజులూ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. ఆదివారం.. శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు, ప్రకాశం, అన్నమయ్య, వైఎస్సార్ కడప జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు, అనంతపురం, శ్రీసత్యసాయి, కర్నూలు, నంద్యాల, పల్నాడు, బాపట్ల, గుంటూరు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. సోమవారం.. ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు, డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, పల్నాడు, బాపట్ల, తిరుపతి, అన్నమయ్య, వైఎస్సార్ కడప జిల్లాల్లో భారీ వర్షాలు కురవొచ్చని పేర్కొంది. మంగళవారం.. బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తోంది. మిగిలిన ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు పడొచ్చని, తీరం వెంబడి గరిష్ఠంగా గంటకు 80 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీయొచ్చని పేర్కొంది.

**పోర్టులకు హెచ్చరికలు**

సముద్రం అలజడిగా మారిన నేపథ్యంలో సోమవారం వరకు మత్స్యకారులు వేటకు వెళ్లరాదని విశాఖలోని తుపాను హెచ్చరికల కేంద్రం అధికారులు సూచించారు. కృష్ణపట్నం పోర్టుకు మూడో నంబరు, విశాఖపట్నం, మచిలీపట్నం, నిజాంపట్నం, గంగవరం, కాకినాడ పోర్టులకు రెండో నంబరు హెచ్చరికలను కొనసాగిస్తున్నారు.

## గత అనుభవాల పాఠాలతో భవిష్యత్తు ప్రణాళికలు: సీఎం రేవంత్‌రెడ్డి




మొదటి పేజీ తరువాయి

"విజన్ డాక్యుమెంట్ 2047లో విజన్, స్ట్రాటజీ.. రెండు ప్రధాన అంశాలు. ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికి పారదర్శక పాలసీలు ఉండాలి. పాలసీలకు పెరాలసిస్ వస్తే పెట్టుబడులకు రక్షణ లేకుండా పోతుంది. ఐఎస్‌బీ, నీతి ఆయోగ్ సంస్థల సహకారంతోపాటు విజన్ డాక్యుమెంట్ తయారీలో లక్షలాది మందిని భాగస్వాములను చేస్తున్నాం. ఔటర్ రింగ్ రోడ్డు ప్రాంతాల అభివృద్ధికి చర్యలు చేపట్టాం. నెట్ జీరో సిటీ, కాలుష్య రహిత నగరంగా హైదరాబాద్‌ను మార్చాలి. కోర్ అర్బన్ రీజియన్‌ను సర్వీస్ సెక్టార్‌గా మారుస్తున్నాం. తెలంగాణ అభివృద్ధిలో రైతులను భాగస్వాములను చేస్తాం.

కొత్తగా క్యూర్, ప్యూర్, రేర్ పాలసీలు తీసుకువస్తున్నాం. ఆదాయం పెంచి.. పేదలకు పంచే విధానంతో బలమైన ఆర్థిక వ్యవస్థను తయారు చేస్తాం. 2034 నాటికి ఒక ట్రిలియన్, 2047 నాటికి 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యం. భారత ఆర్థిక వ్యవస్థలో తెలంగాణ నుంచి 5శాతం అందిస్తున్నాం. దీన్ని 10 శాతానికి పెంచేలా చర్యలు తీసుకుంటున్నాం. గ్రీన్ ఫీల్డ్ హైవేలు, బుల్లెట్ రైళ్ల కోసం కేంద్రాన్ని ఒప్పిస్తున్నాం. తెలంగాణకు మరో 4 విమానాశ్రయాలు తీసుకొస్తున్నాం. వరంగల్, ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, రామగుండంలో ఎయిర్‌పోర్టులు ఏర్పాటు కానున్నాయి. హైదరాబాద్–మచిలీపట్నం గ్రీన్‌ఫీల్డ్ హైవే కోసం కేంద్రంతో అంగీకారం కుదిరింది. హైవేలు, పోర్టులు, ఎయిర్‌పోర్టు కనెక్టివిటీ ద్వారా పెట్టుబడులు ఆకర్షిస్తాం" అని సీఎం తెలిపారు.

## పరిశోధన రంగంలో భారత్ దూసుకుపోతోంది: మోదీ

మొదటి పేజీ తరువాయి

గత 11 ఏళ్లలో విజ్ఞానం, క్రీడలు, సామాజిక సేవ, సంస్కృతి వంటి వివిధ రంగాల్లో యువత అద్భుతమైన ప్రతిభ కనబరిచారని ప్రశంసించారు. కష్టతరమైన వాటిని కూడా భారత్ సాధిస్తోందని.. మహిళల అంధుల క్రికెట్ జట్టు ప్రపంచకప్ గెలిచి చరిత్ర సృష్టించిందని అన్నారు.

స్టార్టప్ ఇండియా, స్కిల్ ఇండియా, డిజిటల్ ఇండియా, వంటి సంస్కరణలతో భారత యువత వికసిత్ భారత్ కలను సాకారం చేస్తారని తాను బలంగా విశ్వసిస్తున్నట్లు ప్రధాని వ్యాఖ్యానించారు. కొద్ది రోజుల క్రితం సోషల్ మీడియాలోని ఓ వీడియో తన దృష్టిని ఆకర్షించిందన్నారు. అందులో అంగారక గ్రహంపై ఉన్న వాతావరణ పరిస్థితులను కృత్రిమంగా రూపొందించిన చోట డ్రోన్లను ఎగరవేయడానికి మన యువత ప్రయత్నించారన్నారు. వాటికి జీపీఎస్ మద్దతు లేకపోవడం వల్ల డ్రోన్లు నేలకూలుతున్నప్పటికీ.. పుణెకు చెందిన విద్యార్థుల బృందం పట్టుదలతో పలుమార్లు యత్నించి డ్రోన్లు కొంత సమయం ఎగిరేలా చేసినట్లు వెల్లడించారు. యువతలో ఉన్న ఇటువంటి గొప్ప సంకల్ప బలమే దేశాన్ని వికసిత్ భారత్‌గా మార్చేందుకు తోడ్పడుతుందన్నారు.

## ఏ320 విమానాల్లో సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ చేసుకొన్న భారతీయ ఎయిర్‌లైన్స్ సంస్థలు: డీజీసీఏ

మొదటి పేజీ తరువాయి

భారత్ ఎయిర్‌లైన్స్ వాడే ఎయిర్‌బస్ ఏ320 విమానాల్లో సాఫ్ట్‌వేర్ సమస్యను పరిష్కరించినట్లు డీజీసీఏ ఆదివారం వెల్లడించింది. మొత్తం 323 విమానాల్లో సాఫ్ట్‌వేర్‌ను అప్‌డేట్ చేసినట్లు పేర్కొంది. భారత్ ఎయిర్ బస్‌కు చెందిన ఏ320 రకం 338 విమానాలను వినియోగిస్తోంది. ఇవి ప్రధానంగా ఇండిగో, ఎయిర్ ఇండియా, ఇండియా ఎక్స్‌ప్రెస్ వద్ద ఉన్నాయి. వీటిల్లో 323 మాత్రమే ప్రస్తుతం విధుల్లో ఉండగా.. ఆరు మెయింటెనెన్స్‌లో ఉన్నాయి. మరో తొమ్మిది విమానాలకు ఎటువంటి అప్‌గ్రేడ్ అవసరంలేదని డీజీసీఏ అధికారులు తెలిపారు.

సూర్యుడి వేడి కారణంగా ఎయిర్‌బస్ ఏ320 విమానాల్లో సాఫ్ట్‌వేర్ వ్యవస్థను దెబ్బతింటున్నాయి. తత్ఫలితంగా సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయి. ఇటీవల ఎయిర్‌బస్‌కు చెందిన జెట్ బ్లూ ఏ320 అనే విమానానికి ఇలాంటి పరిస్థితే ఎదురైంది. దీంతో ఈ సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేసుకోవాలని ఎయిర్‌బస్ కీలక హెచ్చరికలు జారీ చేసింది. సాఫ్ట్‌వేర్ దెబ్బతినడానికి తీవ్రమైన సోలార్ రేడియేషన్ కారణమని అధికారులు తాజాగా తేల్చారు. ఏ320 మోడల్ విమానాల్లో నియంత్రణకు సంబంధించిన కీలక డేటా దెబ్బతిందని, అందువల్ల సాఫ్ట్‌వేర్‌లో మార్పులు సూచిస్తున్నామని ఎయిర్‌బస్ పేర్కొంది. భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా 6 వేల ఎయిర్‌బస్ విమానాలకు సాఫ్ట్‌వర్ అప్‌గ్రేడేషన్ అవసరమని పేర్కొంది.ఈ పరిణామాల నేపథ్యంలో ఏ320 విమానాల రాకపోకలపై తీవ్ర ప్రభావం పడింది. ఈ క్రమంలో భారత్‌లోని అన్ని విమాన సంస్థలు ఆ మేరకు చర్యలు చేపట్టాలని పౌర విమానాల నియంత్రణ సంస్థ(డీజీసీఏ) ఆదేశాలు జారీచేసింది. ఎయిర్‌బస్ ప్రకటన నేపథ్యంలో తమ విమాన సర్వీసులకు సంబంధించి ముందస్తు చర్యలు చేపట్టినట్లు ఎయిర్‌ఇండియా, ఇండిగో, ఎయిర్‌ఇండియా ఎక్స్‌ప్రెస్ తెలిపాయి.

## నేషనల్ హెరాల్డ్ కేసులో రాహుల్, సోనియాపై కొత్త ఎఫ్ఐఆర్

మొదటి పేజీ తరువాయి

ఈ కేసులో కాంగ్రెస్ నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మోతీలాల్ వోరా, ఆస్కార్ ఫెర్నాండెజ్, సుమన్ దూబే, శ్యామ్ పిట్రోడాలతోపాటు యంగ్ ఇండియా సంస్థ కూడా కుట్ర, మనీలాండరింగ్‌కు పాల్పడినట్టు ఈడీ ఆరోపిస్తోంది. వీరందరూ కుట్రపూరితంగా కేవలం రూ.50 లక్షలు మాత్రమే చెల్లించి.. అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్)కు చెందిన రూ.2వేల కోట్ల విలువైన ఆసులపై అధికారాన్ని పొందారని ఆరోపించింది. కాగా మోతీలాల్ వోరా 2020లో మృతిచెందగా.. ఆస్కార్ ఫెర్నాండెజ్ 2021లో మృతిచెందారు.

నేషనల్ హెరాల్డ్ పత్రికను ప్రచురిస్తున్న అసోసియేటెడ్ జర్నలిస్ట్స్ లిమిటెడ్ (ఏజేఎల్)కు కాంగ్రెస్ పార్టీ రూ.90 కోట్ల రుణం అందించి దాని ఆస్తుల్ని ఆధీనంలోకి తీసుకోగా.. రాహుల్, సోనియాకు మెజార్టీ వాటా ఉన్న యంగ్ ఇండియా రూ.50 లక్షలు మాత్రమే కాంగ్రెస్ పార్టీకి చెల్లించి ఏజేఎల్‌ను సొంతం చేసుకొన్నట్లు అభియోగపత్రంలో ఈడీ పేర్కొంది. ఎన్నికల్లో పార్టీ టికెట్లు కేటాయిస్తామని, పదవులకు ఎంపికచేస్తామని, వ్యాపారాలకు రక్షణ కల్పిస్తామంటూ వివిధ వ్యక్తుల నుంచి పార్టీ సీనియర్ నేతల ద్వారా అక్రమార్జనకు పాల్పడ్డారని తెలిపింది.

## 'సర్' గడువు ఏడు రోజులు పొడిగించిన ఈసీ

మొదటి పేజీ తరువాయి

ప్రస్తుతం ఎస్ఐఆర్ రెండో దశలో ఛత్తీస్‌గఢ్, గోవా, గుజరాత్, కేరళ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తమిళనాడు, ఉత్తర్‌ప్రదేశ్, పశ్చిమ బెంగాల్ సహా అండమాన్ నికోబార్ దీవులు, లక్షద్వీప్, పుదుచ్చేరిలు ఉన్నాయి. కొత్తగా ప్రకటించిన మార్పుల ప్రకారం ఎన్యూమరేషన్ ప్రక్రియ గడువు డిసెంబర్ 4 నుంచి డిసెంబర్ 11వ తేదీకి మారింది. ఇక రేషనలైజేషన్, రీ ఆరేంజ్‌మెంట్ ఆఫ్ పోలింగ్‌స్టేషన్స్ గడువు డిసెంబర్ 11గా ఉంది. ఇక కంట్రోల్ టేబుల్ అప్‌డేషన్, డ్రాఫ్ట్ రోల్‌ను సిద్ధం చేసే ప్రక్రియ డిసెంబర్ 12–15 వరకు జరగనుంది. డ్రాఫ్ట్ ఎలక్టోరల్ రోల్ పబ్లికేషన్ డిసెంబర్ 16వ తేదీన జరగనుంది. ఇక క్లెయిమ్స్, అభ్యంతరాల ప్రకటనకు డిసెంబర్ 16–2026 జనవరి 15వ తేదీ వరకు సమయం ఇచ్చింది. ఇక నోటీస్ ఫేజ్‌ను డిసెంబర్ 16 నుంచి 2026 ఫిబ్రవరి 7గా నిర్ణయించింది.

## హుస్నాబాద్‌ను ఉత్తర తెలంగాణ కోనసీమగా తీర్చిదిద్దుతాం: మంత్రి పొన్నం

మొదటి పేజీ తరువాయి

ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. హుస్నాబాద్‌లో పలు అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేస్తారని తెలిపారు.

"సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా.. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళా సంఘాలకు బస్సులు ఇస్తాం. విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేయనున్నాం. హైదరాబాద్ నుంచి హుస్నాబాద్‌కు ఎక్స్‌ప్రెస్ బస్సులు ప్రారంభిస్తాం. హుస్నాబాద్‌లో రింగురోడ్డు, కబడ్డీ అకాడమీ, తాగునీటి సౌకర్యం, స్టేడియం అభివృద్ధి, డిగ్రీ కాలేజీ సమీపంలోని స్థలంలో పార్క్, మార్కెట్‌యార్డ్, కాటన్ మార్కెట్ అభివృద్ధి చేయాలని ఈ సందర్భంగా సీఎంను కోరనున్నాం. ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ బహిరంగ సభను విజయవంతం చేయాలి"అని మంత్రి పొన్నం విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణలో 66 సివిల్ జడ్జి పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణలో 66 సివిల్ జడ్జి పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. ఈ పోస్టుల కోసం డిసెంబర్ 8 నుంచి 29వ తేదీ వరకు తెలంగాణ హైకోర్టు(%ఎవశ్రీఖఅస్త్రుఱఖ ఎఱఅస్త్రష్ట జశీబతీ%) ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానించనుంది. అర్హులైన అభ్యర్థులు డిసెంబర్ 29న రాత్రి 11.59గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. నియామక పరీక్ష తేదీలు, సమయం, హాల్‌టికెట్ల డౌన్‌లోడ్, కంప్యూటర్ ఆధారిత పరీక్ష (%జదీ%)కు సంబంధించిన పూర్తి సమాచారాన్ని త్వరలోనే హైకోర్టు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నారు. అందువల్ల అభ్యర్థులు ఎప్పటికప్పుడు వెబ్‌సైట్‌ను చెక్ చేసుకోవాలని సూచించారు.

# కడియం శ్రీహరికి హార్పిక్ & బ్రష్ పంపిన విద్యార్థి విభాగం

**– కేటీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఇక సహనం ఉండదని తీవ్ర హెచ్చరిక.**

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 1 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**




జనగామ జిల్లా ఎమ్మెల్యే కార్యాలయంలో బి ఆర్ ఎస్ వి ఆధ్వర్యంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో, కడియం శ్రీహరి ఇటీవల బి ఆర్ ఎస్ మరియు కేటీఆర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను నాయకులు తీవ్రమైన పదజాలంతో ఖండించారు.నాయకులు మాట్లాడుతూ "పార్టీ ప్రయోజనాల కోసం జీవితాంతం కేటీఆర్ నాయకత్వాన్ని మెచ్చుకుని, అదే నాయకత్వంతో పదవులు అందుకున్న వారు, ఈ రోజు రాజకీయ లాభాల కోసం నోటికి వచ్చినట్టు మాట్లాడడం ప్రజలపై అవమానం. ఈ రాజకీయ అవినీతికి ప్రతీకగా హార్పిక్ మరియు బాత్రూమ్ కడిగే బ్రష్‌ను ప్రతీకాత్మకంగా పంపించాం" అని స్పష్టం చేశారు.గతంలో చేసిన పొగడ్తలు ఇప్పుడు మర్చిపోయారా సమావేశంలో కడియం శ్రీహరి గతంలో కేటీఆర్ పనితీరు గురించి చేసిన ప్రశంసల వీడియోలు చూపించి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.మీరు మీరే చెప్పిన మాటలు మీకే చెంపపెట్టు అయ్యే రోజులు వచ్చాయి. అప్పట్లో మీ మాటలు నిజమైతే, ఇప్పుడు మీరు మాట్లాడుతున్నది అబద్ధమవుతుంది. అప్పట్లో అబద్ధమైతే, ప్రజలను మోసగించినట్టే" అని వ్యాఖ్యానించారు. ఘనపూర్ ప్రజలు అడుగుతున్న ప్రశ్నలు సమాధానం చెప్పడానికి ధైర్యం ఉందా? నాయకులు కడియం శ్రీహరిని ఉద్దేశించి "మీ ఘనపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు, 420 ఎన్నికల హామీల్లో ఏ ఒక్కటి అమలయ్యిందా? ఓటు వేయించిన అదే ప్రజలను ఈ రోజు మీరు ఎందుకు చూడట్లేదు? మీరు ఇచ్చిన మాటలు మర్చిపోయినా, ప్రజలు మరచిపోలేదు" అని నిలదీశారు.కారు గుర్తుపై గెలిచి%"% ఇప్పుడు చేతులు మార్చడమేనా? నాయకులు తీవ్రంగా స్పందిస్తూ "కారు గుర్తుపై గెలిచిన మీరు, ఇప్పుడు కాంగ్రెస్ కుర్చీలో కూర్చొని బీఆర్ఎస్‌పై విషం చిమ్మడం అనైతికం. నిజంగా ధైర్యం ఉంటే%"% ముందుగా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయండి.మళ్లీ ప్రజల ముందుకు రండి.ప్రజలు ఎవరికీ తీర్పు ఇస్తారో అప్పుడు తెలుస్తుంది" అని సవాలు విసిరారు.కేటీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఇకపై ఊరుకోము బి ఆర్ ఎస్ వి నాయకులు హెచ్చరిస్తూ "తెలంగాణ కోసం తన జీవితాన్ని అంకితమిచ్చిన కేటీఆర్ పై అనవసర వ్యాఖ్యలు చేస్తే ఇకపై విద్యార్థి విభాగం నిశ్శబ్దంగా ఉండదు. రాజకీయాల్లో విమర్శలు చేయండి, కానీ వ్యక్తిత్వ దూషణ చేస్తే ప్రతిస్పందన ఘాటుగానే ఉంటుంది" అని స్పష్టం చేశారు. పార్టీ కోసం కాదు తెలంగాణ కోసం పోరాటం సమావేశం ముగింపులో నాయకులు భావోద్వేగంతో మాట్లాడుతూ "తెలంగాణ నిర్మాణం కోసం శ్రమించిన నేతలపై పిచ్చి ఆరోపణలు చేయడం కంటే, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం ముఖ్యం. ఆరు గ్యారంటీలు, 420 హామీలను అమలు చేయలేని వారు, మాటల పోరాటంతో ప్రజలను మోసం చేయలేరు" అని హెచ్చరించారు ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ వి జనగామ జిల్లా అధ్యక్షులు రావుల తిరుమల్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శి రాజేష్ నాయక్ మండల అధ్యక్షులు శశి ,యాకన్న నాయకులు తరుణ్ , రంజిత్ , ప్రదీప్ , సాయి , ఉపేందర్ , విద్యా సాగర్ శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు

# జిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు :జిల్లా ఎస్పీ మహేష్ బి.గీతే



**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 01 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి**

శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం నెల రోజుల (డిసెంబర్ 1వ తేది నుండి 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు.దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు,రాస్తా రోకోలు,నిరసనలు,ర్యాలిలు,పబ్లిక్ మీటింగ్ లు,సభలు,సమావేశాలు నిర్వహించరదాని,నిబంధనలకు విరుద్దిదంగా డి.జే వినియోగించారాదని తెలిపారు. శాతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

# జిల్లా స్థాయికి ఎంపికైన పెద్దమ్మ గడ్డ పాఠశాల విద్యార్థులు:

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 01 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**



గ్రామీణ ప్రాంత విద్యార్థులలో ఆంగ్లభాష ప్రావీణ్యాన్ని, కమ్యూనికేషన్ నైపుణ్యాల్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రణాళికలో భాగంగా రాష్ట్రస్థాయిలో మరియు భారతీ ఫౌండేషన్ సౌజన్యంతో చేర్యాల మండల ఎల్టా ఆధ్వర్యంలో ముస్త్యాల మోడల్ స్కూల్ లో మండలస్థాయి తెలంగాణ ఇంగ్లీష్ ఒలంపియాడ్ మరియు ఎడ్యుక్వెస్ట్ అనే ఎలక్యూషన్ పోటీల్లో సీనియర్స్ (9,10 తరగతుల)మరియు జూనియర్స్ (6-8 తరగతుల) విద్యార్థులకు వేరువేరుగా మండల స్థాయి పోటీలు నిర్వహించారు.ఈ పోటీలలో మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థులు పాల్గొనగా ఇంగ్లీష్ ఒలంపియాడ్ జూనియర్స్ విభాగంలో అక్షయ ఎనిమిదవ తరగతి జడ్. పి. హెచ్. ఎస్ బాయ్స్ మరియు సీనియర్స్ విభాగంలో పీ స్వేత పదవ తరగతి జడ్. పి. హెచ్. ఎస్ బాయ్స్, ఎడ్యుక్వెస్ట్ - ఎలక్యూషన్ జూనియర్స్ విభాగంలో పి ప్రణవి జడ్. పి. హెచ్. ఎస్ బాయ్స్,సీనియర్స్ విభాగంలో వి సాయి తేజ జడ్. పి. హెచ్. ఎస్ ముస్త్యాల విద్యార్థులు విజేతలుగా నిలిచారు. అదేవిదంగా స్ట్రీమ్ 2 విభాగంలొ %ు+మీా% ముస్త్యాల విద్యార్థులు ఓలంపియాడ్ జూనియర్ మరియు సీనియర్ డి సంజయ్ మరియు ఎ శ్రీమయి ఏడ్యూక్వెస్ట్ జూనియర్ %జు%. నిహారిక %ఖ+దీఎ% చేర్యాల మరియు దండు నక్షత్ర గ్రేస్ ముస్త్యాల విద్యార్థులు విజేతలుగా నిలిచారని మండలం ఎల్టా కన్వీనర్ శ్రీనివాసరెడ్డి మరియు కోకన్వీనర్ బండ నాగమణి ఒక ప్రకటనలో తెలియజేశారు. నేటి డిజిటలైజేషన్ యుగంలో గ్రామీణ విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకోవడం అనేది తప్పనిసరి అని ఈ స్కిల్స్ అభివృద్ధి చేసుకుంటేనే భవిష్యత్తు అద్భుతంగా ఉంటుందని జెడ్పిహెచ్ఎస్ పెద్దమ్మ గడ్డ పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు వి సురేష్ కుమార్ తెలియజేస్తూ జూనియర్ సీనియర్స్ విభాగంలో విజేతలను గైడ్ టీచరుగా వ్యవహరించిన ఉపాధ్యాయుడు పి శ్రీకాంత్ ను అభినందించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు రాధిక,రాకేష్ రెడ్డి,కనకారెడ్డి,నరసింహులు,గోవిందరాజు,కిషన్, శ్రీనివాస్ జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

# గీతా జయంతి శ్రీమద్ భగవద్గీత ఆవిర్భవించిన శుభ దినం

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 01 ప్రతినిధి**



శ్రీకృష్ణుడు 5000 సంవత్సరాల క్రితం అర్జునుడికి వేద విజ్ఞాన సారాన్ని అందించి, జీవిత పరమావధి గురించి జ్ఞానోదయం చేసిన రోజు ఇది.లోకంలో మరే ఇతర గ్రంధాలకి లేని విశిష్టత ఒక్క 'భగవద్గీత' కే ఉంది.'భగవద్గీత' వల్ల లోకానికి చేకూరిన మహోపకారం వల్ల 'గీతాజయంతి' ని జరుపుకుంటారు.ప్రపంచం లో ఏ ఒక్క ఇతర గ్రంధానికి కూడా జయంతి లేదు.సుమారు కొన్ని వేల సంవత్సరాల క్రితం శ్రీకృష్ణుని మహానిర్వాణం సమీపిస్తున్న సమయంలో....కలియుగం కారుమేఘం లాంటి అజ్ఞానంతో ప్రవేశిస్తున్న తరుణంలో..ఆ అజ్ఞానపు గాఢాంధకారాన్ని చీల్చుకుంటూ. మానవజాతి పై వెలుగులు విరజిమ్ముతూ 'భగవద్గీత' ఉదయించింది.ఏది తెలిస్తే మానవుడికి ఇంక మరేదీ తెలియాల్సిన అవసరం లేదో..ఏది ఆత్మ - పరమాత్మ ల తత్వాన్ని సమగ్రంగా వివరించగలదో..ఏది మనిషిని ముక్తి మార్గం వైపుకి నడిపించగలదో అదే ఉంటుంది.నూనె రాస్తే రోగాలు పోతాయి...దయ్యాలు వదిలిపోతాయి లాంటి మూఢనమ్మకాలు ఉండవు.నన్ను నమ్మనివాణ్ణి చంపండి అనే ఉన్మాదం ఉండదు.నన్ను దేవుడిగా ఒప్పుకోని వాణ్ణి నరకంలో వేసి కాలుస్తా అనే పైశాచికత్వం ఉండదు.

ధర్మమేవ జయతే

# బిజెపి తోనే అభివృద్ధి బిజెపి అభ్యర్థుల్ని గెలిపించండి

**– బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి పిలుపునిచ్చారు**

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 1 గంభీరావుపేట మండల రిపోర్టర్**



కేంద్ర ప్రభుత్వం పంచాయతీలకు అందించే నిధులు మళ్లిపోతున్నాయని ఉద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలకు వెళ్లిందని బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రం ని బిజెపి కార్యాలయంలో బిజెపి మండలాధ్యక్షుడు కోడె రమేష్ ఆధ్వర్యంలో, సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గోపి మాట్లాడుతూ... అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న గుర్తుకురా అని పంచాయతీ ఎన్నికలు ఇప్పుడు గుర్తుకొచ్చిందని ఉద్యమ చేశారు. అదే రకంగా గత పది సంవత్సరాల పరిపాలన చేసిన బిఆర్ఎస్ పార్టీ ఇదే గ్రామపంచాయతీలను ఏకగ్రీవంగా చేస్తే ఐదు లక్షలు ఇస్తానన్నది అభివృద్ధి చేస్తామని చెప్పి గ్రామ సర్పంచ్లు బిల్లులు రాక ఆత్మహత్య చేసుకునే పరిస్థితిలో ఉన్నారు. దీన్ని గ్రామీణ ప్రాంతం యొక్క ప్రజలు గుర్తించాలి. ఇక్కడున్న శాసనసభ్యులు ప్రత్యేకమైన వ్యక్తి. వాళ్ళ ప్రభుత్వం అధికారంలో లేదు కనుక ఆయనతోటి ఏ పని కాదు. ఈ శాసనసభ్యుడు రెండు దఫలుగా పది సంవత్సరాలలో ఇక్కడ రూపాయి లేదు. మొన్న నర్మాల ప్రాంత ప్రజలు చూసిన్రు, రైతులకు నీళ్లలో ఇబ్బంది పడితే ఎవరితోటి ఏ పని అయిందో ప్రజలకు తెలుసు. బి ఆర్.ఎస్, కాంగ్రెస్ వాళ్ళు ఫోటో దిగడానికి వచ్చారు తప్ప ఏమి చేయలేదు. బాధితులను బయటకు తీయటానికి ఎవరు వచ్చారు అనేది ప్రజలు గమనించాలి. గౌరవ పార్లమెంటు సభ్యుడు బండి సంజయ్ కుమార్ గారు ప్రాతినిధ్యం వహిస్తూ మండలంలో లింగన్నపేట నుండి కోరుట్ల పేట మధ్య 17 కోట్ల రూపాయల కేంద్ర ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరి చేయించారు. మల్లారెడ్డిపేట పోవడానికి బ్రిడ్జి నిర్మాణం చేయడానికి నిధులు మంజూరి చేసి నిధులు సరిపోకపోతే సిఎస్సార్ నిధులనుండి కూడా గ్రాండ్ ఇప్పించారు. అదే రకంగా పదవ తరగతి విద్యార్థులకు గవర్నమెంట్ పాఠశాలలో చదివే విద్యార్థులందరికీ ఇక్కడ సైకిల్ పంపిణీ కార్యక్రమం చేసింది ఒక సామాన్యమైన వ్యక్తి పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోంశాఖ మంత్రి బండి సంజయ్ కదా అన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పోన్నాల తిరుపతి, జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ, మాజీ మండలాధ్యక్షుడు గంట అశోక్, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు వజీద్ హుస్సేన్, మండల ప్రధాన కార్యదర్శి మల్లేశం యాదవ్ నాయకులు పత్తి స్వామి రాజ్ లక్ష్మీపురం రాజు గౌడ్ మద్దుల రాజ రెడ్డి గుర్రం నాగరాజు దేవేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రెండో విడత నామినేషన్లను పరిశీలించిన కలెక్టర్ కే. హైమావతి.



**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 01 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**

గ్రామ పంచాయతీ ఎన్నికలు 2025 ప్రక్రియలో భాగంగా సోమవారం నంగూనూరు మండలంలోని పాలమాకుల, బద్దిపడగ క్లస్టర్లలో రెండో విడత నామినేషన్ స్వీకరణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.పాలమాకుల క్లస్టర్ లో పాలమాకుల, రాజ్ గోపాల్ పేట, ముంద్రాయి మరియు బద్దిపడగ క్లస్టర్ లో బద్దిపడగ, జెపి తండా, దర్గపల్లి గ్రామాల నామినేషన్ లు స్వీకరిస్తున్నట్లు అధికారులు కలెక్టర్ కు తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.జిల్లాలో ఎన్నికల రెండవ దశలో 10 మండలాలు అక్బర్ పేట భూంపల్లి, తొగుట, మీరుదొడ్డి, దుబ్బాక, సిద్దిపేట అర్బన్, సిద్దిపేట రూరల్, నంగునూరు, చిన్నకోడూరు, నారాయణరావు పేట్, బెజ్జంకి మండలాల్లో మూడు రోజులపాటు నామినేషన్ స్వీకరించడం జరుగుతుందని ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 వరకు 58 క్లస్టర్ లలో నామినేషన్ లు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. స్టేట్ ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం క్లస్టర్ లో నామిని అభ్యర్థులకు సహాయార్థం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్టేజ్ 1, స్టేజ్ 2 ఆర్వోలు నామినీ అభ్యర్థుల అప్లికేషన్లను ఒక క్షుణ్ణంగా పరిశీలించి తర్వాతే స్లిప్ అందజేయాలని, ప్రతి రోజు నామిని పత్రాలను టి పోల్ యాప్ లో అప్లోడ్ చెయ్యాలని క్లస్టర్ చుట్టూ 100 మీటర్ల పరిధిలో నామిని అభ్యర్థితో పాటు ఇద్దరిని మాత్రమే లోనికి అనుమతించాలని 144 సెక్షన్ అమలుతో గట్టి బందోబస్తు నిర్వహించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.

# నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గాని సన్మానం చేసిన బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు

**– బిజెపి అధ్యక్షులు రెడ్డబోయిన గోపి**

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 1 గంభీరావుపేట మండల రిపోర్టర్**



గంభీరావుపేట మండలం టీయూడబ్ల్యూజే ఐజేయు ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ఘనంగా సన్మానించారు. మండల ఐజేయు ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా అబ్దుల్ రహీం, ఉపాధ్యక్షులుగా లింగారెడ్డి గారి అర్జున్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా అరిగే రమేష్, సహాయ కార్యదర్శిగా పల్లె శ్రీనివాస్, కోశాధికారిగా సిరిపురం అంజయ్య, లతోపాటు నూతన కార్యవర్గ సభ్యులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు కోడె రమేష్, మాజీ మండల బిజెపి అధ్యక్షుడు గంట అశోక్, జిల్లా అధికార ప్రతినిధి కృష్ణ, ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్, ఉపాధ్యక్షులు ఎలేందర్, సీనియర్ నాయకులు పత్తి స్వామి రాజ్, నాగరాజ్ గౌడ్, దేవేందర్ గౌడ్, నరసింహులు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా ఈరోజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత

**– రాజన్న సిరిసిల్ల అధ్యక్షతన గవర్నమెంట్ హాస్పిటల్ సిరిసిల్ల యందు సమావేశం ఏర్పాటు చేయనైనది.**

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 01 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి**

ఈ సందర్భంగా ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండడం మహమ్మారిని తరిమికొడదాం అనే నినాదం, రెడ్ రిబ్బన్ అవగాహనకు చిహ్నం. రక్షణ లేకుండా శరీరక సంబంధం ద్వారా ఎయిడ్స్ వ్యాధి వ్యాపిస్తుందని, హెచ్ఐవి కి మందు లేదని ఏ. ఆర్. టి కేంద్రాల ద్వారా మందులు వాడితే చాలా సంవత్సరాలు జీవించగలరని వ్యాధినిరోధక శక్తి పెంపొందుతుందని, హెచ్ఐవి సోకినంత మాత్రాన బాధపడకూడదు అని, సురక్షితమైన జీవనశైలి ఎయిడ్స్ నివారించవచ్చని తెలుపుతూ, సిరిసిల్ల జిల్లాలో ఏప్రిల్ 25 నుండి నవంబర్ 25 వరకు2521 మంది గర్భిణీ స్త్రీలను పరీక్షలు చేయగా1 పాజిటివ్, అనుమానిత హెచ్ఐవి4118 కేసులో పరీక్షలు చేయగా26 మందికి పాజిటివ్ వచ్చిందని, గ్రామాలలో ఎన్జీవోలు, గ్రామ మహిళా సమైక్య సభ్యులు, లింక్ వర్కర్ల ద్వారా ఎయిడ్స్ వ్యాధి పై అవగాహన కల్పించి ఎయిడ్స్ వ్యాధిని అరికట్ట టకు కృషి చేయాలని, సరైన సమయంలో చికిత్స ఆరంభిస్తే జీవితకాలం పెంచే అవకాశం, వైద్య



ఆరోగ్య శాఖ అందించే మందులను వాడితే రోగ నిరోధక శక్తి పెరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేసినారు. ఉత్తమ సేవలు అందించిన వారికి మెమొంటో, ఉత్తమ ప్రశంస పత్రం అందజేసి, ఎయిడ్స్ ర్యాలీని జెండాతో ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో ప్రెసిడెంట్ చింతోజు భాస్కర్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అనిత, %యాశీ% శ్రీనివాస్, దేవి సింగ్, డిప్యూటీ డెమో రాజకుమార్, గవర్నమెంట్ హాస్పిటల్ ఎయిడ్స్ కౌన్సిలర్ గంగయ్య, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

# సర్పంచ్ పదవికి వేలంపాట.. రూ.73 లక్షలకు ఏకగ్రీవం

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్01 నల్గొండ ప్రతినిధి**



నల్గొండ జిల్లా చండూరు మండలం బంగారిగడ్డ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన 11 మంది ఆ తర్వాత గ్రామంలోని కనకదుర్గ ఆలయ నిర్మాణం, గ్రామాభివృద్ధి కోసం ఏకగ్రీవం చేయాలని నిర్ణయించి సర్పంచ్ పదవిని వేలంపాట రూ.73 లక్షలకు వేలంపాటలో దక్కించుకున్న మహమ్మద్ సమీనా ఖాసీం అనే అభ్యర్థి దీనికి అంగీకరిస్తూ నామినేషన్ విత్ డ్రా చేసుకుంటామని ఒప్పంద పత్రంపై సంతకం చేసిన మిగతా అభ్యర్థులు దీంతో బంగారిగడ్డ గ్రామ పంచాయతీ ఏకగ్రీవం.. వెలువడాల్సిన అధికారిక ప్రకటన

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

**– గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 27 ఫిర్యాదులు స్వీకరణ:జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే**

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 01 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి**

ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈరోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల



నుండి 27 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.....ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# జనసేన పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి హాజరైన తగరపు శ్రీనివాస్

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 1 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**





గ్రేటర్ హైదరాబాద్ లో జరిగిన జనసేన పార్టీ విస్తృతస్థాయి సమావేశానికి హాజరైన తెలంగాణ రాష్ట్రంలోని పలు నియోజకవర్గ ఇంచార్జ్ లు మరియు ముఖ్య నాయకులు. ఈ సమావేశంలో పార్టీ ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి , రాష్ట్ర ఇంచార్జి నేమూరి శంకర్ గౌడ్ , గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రాదారం రాజలింగం పార్టీ ప్రచార కార్యదర్శి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ ఆర్కె సాగర్ , మరియు రాష్ట్ర నాయకులు పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ "తగరపు శ్రీనివాస్" మరియు ఉమ్మడి కరీంనగర్ జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికై....

**డిసెంబర్ 3న మహా ధర్నా విజయవంతం చేయండి.. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అబ్దుల్ రహీం**

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 1 గంభీరావుపేట మండల రిపోర్టర్**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో రాష్ట్ర ఆదేశాల మేరకు జర్నలిస్టు సమస్య పరిష్కారం కొరకై ఈనెల 3న జరగబోయే మహా ధర్నా విజయవంతం చేయాలని మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అబ్దుల్ రహీం పిలుపునిచ్చారు, ఆయన మాట్లాడుతూ,

**జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో రాష్ట్రప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని ఖండిస్తూ,మన డిమాండ్లు:**

అక్రెడిటేషన్ పాలసీని వెంటనే ప్రకటించి కొత్త కార్డులు జారీ చేయాలి. ఆరోగ్య బీమా పథకాన్ని వెంటనే పునరుద్ధరించాలి.అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్లస్థలాలు మంజూరు చేయాలి.వృత్తి కమిటీలు వెంటనే ఏర్పాటు చేయాలి. సంక్షోభంలో ఉన్న చిన్న మధ్యతరగతి పత్రికలను ఆదుకోవాలి డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు



అబ్దుల్ రహీంతో పాటు, మాజీ అధ్యక్షులు,పాప గారి యాదగిరి గౌడ్, ఎర్ర శ్రీనివాస్, ఉపాధ్యక్షులు అర్జున్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అరిగే రమేష్, సంయుక్త కార్యదర్శి పల్లె శ్రీనివాస్, కోశాధికారి సిరిపురం ఆంజనేయులు, కార్యవర్గ సభ్యులు, సంతోచారి, షబ్బీర్, సభ్యులు బొంగు మల్లేశం,, గుడికాడ శ్రీకాంత్, పాల్గొన్నారు

# శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో లోక కళ్యాణం, విశ్వశాంతి కోరి ఈవో ప్రత్యేక పూజలు




**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 01 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో లోక కళ్యాణం, విశ్వ శాంతి కోరి ఆలయ ఈవో శ్రీమతి రమాదేవి స్వామివారికి కోడె మొక్కులు చెల్లించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య పూజా కార్యక్రమాలు నిర్వహించగా, భక్తుల శ్రేయస్సు కోసం ప్రత్యేక శాంతి హెూమం కూడా నిర్వహించారు.

# దాడి చేసిన వ్యక్తులపై కేసు నమోదు రిమాండ్ కు తరలింపు సీఐ శ్రీనివాస్ గౌడ్



**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 1 గంభీరావుపేట మండల రిపోర్టర్**

తేదిబీ 27-11-2025 నా ఉదయం 7 గంటలకు రాజేశ్వర్ కాలనీ చెందిన గోల్నేని వెంకటనర్సు మరియు ఇతని తమ్ముడు గోల్నేని దేవేందర్ , తల్లి గోల్నేని నరస్వ ,ఇతని భార్య గోల్నేని కవిత నలుగురు కలిసి గతంలో జరిగిన భూ వివాదంను మనసులో ఉంచుకొని ఇదే గ్రామానికి చెందిన వారి పాలొల్లు ఐన గోల్నేని నర్సయ్య ను చంపాలనే ఉద్దేశంతో అతనిపై కట్టెలతో దాడి చేయగా అతని తలకు బలమైన గాయం తగిలింది అడ్డువెలిన అతని కొడుకులు గోల్నేని కర్ణాకర్, గోల్నేని చందు, నర్సయ్య భార్య లక్ష్మి లను కూడా కట్టెలతో కొట్టగా వారికి బలమైన గాయాలు అయినవి. ప్రస్తుతం గోల్నేని నర్సయ్య హాస్పటిల్ లో చికిత్స పొందుతున్నారు. గోల్నేని నర్సయ్య కుమారుడు కర్ణాకర్ పిర్యాదు పై 1) గోల్నేని వెంకటనర్సు, 2)గోల్నేని దేవేందర్, 3)గోల్నేని నరసవ్వ, 4)గోల్నేనీ కవితల పై కేసు నమోదు చేసి, గోల్నేని దేవేందర్, నరసవ్వ, కవిత లను రిమాండు కు తరలించడం జరిగింది అని %దీ%. శ్రీనివాస్ గౌడ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎల్లారెడ్డిపేట గారు ఒక ప్రకటనలో తెలిపారు.

# పోలీస్ కిష్టయ్య త్యాగం మరువలేనిది.

**– నీలం మధు ముదిరాజ్.**

**– ఘనంగా కిష్టయ్య వర్ధంతి.**



**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 1 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను అర్పించిన పోలిస్ కిష్టయ్య త్యాగం మరువలేనిదని కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ ఇన్చార్జి నీలం మధు ముదిరాజ్ కొనియాడారు. సోమవారం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని చిట్కుల్ ఎన్ఎంఆర్ కార్యాలయంలో పోలీస్ కిష్టయ్య వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కిష్టయ్య చిత్రపటానికి నీలం మధు ముదిరాజ్ పూలమాలలు వేసి ఘన నివాళులను అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమాన్ని ఉధృతం చేసేందుకు తన ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా తనని తాను కాల్చుకుని ప్రాణాలు అర్పించిన వీరుడు కిష్టయ్యేనని ఆయన అన్నారు. పోలీస్ కిష్టయ్య త్యాగాన్ని రాష్ట్ర ప్రజలు ఎన్నటికీ మరువలేరని, వారి గుండెల్లో చిరస్మరణియుడిగా చెదరని ముద్ర వేసుకున్నారని ఆయన అన్నారు. కిష్టయ్య ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన ఆశయాలకు అనుగుణంగా రేవంత్ రెడ్డి పాలన కొనసాగుతుందన్నారు..

# ఢిల్లీలో ముగ్గురు ఉగ్రవాదులు అరెస్ట్



**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 10 ఢిల్లీ**

పాక్ ఉగ్రవాదులతో సంబంధాలున్నట్టు గుర్తింపు. పంజాబ్‌కు చెందిన హరగుణ్ ప్రీత్ సింగ్ అరెస్ట్. యూపీకి చెందిన అరిఫ్ అరెస్ట్. మధ్యప్రదేశకు చెందిన వికాస్ ప్రజాపతి అరెస్ట్...

# లక్ష్మీదేవి పల్లి సర్పంచ్ అభ్యర్థిగా పోతుల రమేష్ నామినేషన్



**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 01 సిద్దిపేట మండల రిపోర్టర్ పోతుల రంజిత్ కుమార్**

నారాయణరావుపేట మండలం లక్ష్మీదేవి పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పోతుల రమేష్ నామినేషన్ దాఖలు చేశారు. సోమవారం మండల సమీకృత కార్యాలయంలో రెండవ విడత భాగంగా లక్ష్మీదేవి పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోతుల రమేష్ కౌంటర్లో నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పోతుల రమేష్ మాట్లాడుతూ నా ఊరు లక్ష్మీదేవి పల్లి గ్రామా అభివృద్ధికి సాయశక్తుల కృషి చేస్తానని, గ్రామ ప్రజలు ఒక అవకాశం ఇవ్వాలని,గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# చలో హైదరాబాద్ బీసీ జేఏసీ హుజురాబాద్ యుద్ధభేరికి మద్దతు పిలుపు

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 1**

హుజురాబాద్ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద శాంతియుత ధర్నా నిర్వహించి, బీసీలకు 42% రిజర్వేషన్ సాధన లక్ష్యంగా చేపట్టిన యుద్ధభేరికి మద్దతు తెలిపారు. జాతీయ నాయకుడు జాజుల శ్రీనివాస్ హైదరాబాద్ ఇందిరా పార్క్లో నవంబర్ 30న నిర్వహిస్తున్న ధర్మ యుద్ధభేరికి స్పందిస్తూ, బీసీ జేఏసీ హుజురాబాద్ అధ్యక్షుడు సంధ్యల వెంకన్న ఆధ్వర్యంలో ఈ ధర్నా విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా బీసీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్, పట్టణ అధ్యక్షుడు సంధ్యల వెంకన్న మాట్లాడుతూ,తెలంగాణలో బీసీలను రాజకీయంగా బలహీనపర్చేందుకు అగ్రకుల పార్టీలు కుట్రలు పన్నుతున్నాయని, రాష్ట్రంలో రెడ్ల




ఆధిపత్యం పెరుగుతోందని తీవ్రంగా విమర్శించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన గెజిట్ శాస్త్రీయతలేదని, ప్రజాస్వామ్యాన్ని ప్రభుత్వం ఎన్నికల సంఘాన్ని అడ్డుపెట్టుకుని దెబ్బతీస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం నమ్మకద్రోహమని పేర్కొన్నారు. బీసీలకు 42% రిజర్వేషన్ల అమలు కోసం ఇందిరా పార్క్ ధర్నాలో పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. టీపీసీసీ బీసీలకు 60% సీట్లు ఇస్తామని లీకులు చేస్తున్నా, అమలు లేకుండా మాటలు ఉపయోగం లేదని వ్యాఖ్యానించారు. స్థానిక సంస్థలలో 42% రిజర్వేషన్ల అమలుకు అఖిలపక్ష బృందం ప్రధాని మోదీని కలిసి డిమాండ్లు పెట్టాలని సూచించారు. ప్రభుత్వం జారీ చేసిన జీవో 46 వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణకు చెందిన కేంద్ర మంత్రులు, ఎంపీలు డిసెంబర్లో జరిగే పార్లమెంట్ సమావేశాల్లో బీసీ రిజర్వేషన్ల అంశాన్ని మొదటి ప్రాధాన్యతగా తీసుకోవాలని కోరారు. ఇందుకు విఫలమైతే డిసెంబర్ 8న జంతర్ మంతర్ వద్ద మహా ధర్నా, 9న పార్లమెంట్ ముట్టడి చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చిలుకమారి శ్రీనివాస్, ఇప్పలపల్లి చంద్రశేఖర్, వడ్నాల ప్రభాకర్, తాళ్లపల్లి రమేష్, తాళ్లపల్లి శ్రీనివాస్, భీమగోని సురేష్, చీకట్ల సమ్మయ్య, తాళ్లపల్లి అమరేందర్, పంజాల రామ్ శంకర్, గోస్కుల నాగమణి, మధుకర్, పంజాల వెంకటేశ్వర్లు, ఇతర ప్రజాసంఘాల నాయకులు, మేధావులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పలువురు వ్యాపారులపై జరిమానాలు.



**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 1**
**సిద్ధిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**

సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ సిబ్బందితో కలిసి సిద్దిపేట పట్టణంలో ఫుట్పాత్లను ఆక్రమించిన వ్యాపారులపై సిద్ధిపేట ట్రాఫిక్ పోలీసులు కఠిన చర్యలు ప్రారంభించారు. గత ఒక నెల రోజులుగా పలుమార్లు సూచనలు, హెచ్చరికలు చేసి డిసెంబర్ 1వ తేదీ నుండి సిటీ పోలీస్ చట్టాన్నీ కఠినంగా అమలు చేస్తోంది. ఈ నేపథ్యంలో, పలువురు వ్యాపారులపై జరిమానాలు విధించడం జరిగింది.పాదచారుల రాకపోకలకు అంతరాయం కలగకుండా ప్రతి ఒక్కరూ ఫుట్పాత్లు స్వేచ్ఛగా ఉంచాలని పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు. పట్టణంలో పనిచేస్తున్న తోపుడు బండ్ల విక్రేతలు, టిఫిన్ సెంటర్లు, పండ్ల విక్రేతలు మరియు ఇతర చిన్న వ్యాపారులు కూడా ఫుట్పాత్లను ఆక్రమించకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

# క్షత్రియ సమాజ్ ఆధ్వర్యంలో శ్రీ దత్త జయంతి మహోత్సవం

**- క్షత్రియులకు గావ్ ను ఝుమ్మన్ కు ఆహ్వానం**

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 1**

శ్రీ సోమవంశీయ సహస్రార్జున క్షత్రియ ఖత్రి పట్కరి సమాజ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో డిసెంబర్ 4 గురువారం రోజున శ్రీ దత్త జయంతి మహోత్సవం పురస్కరించుకొని పట్టణంలోని గోల్ బంగ్లా శివాజీ చౌక్ దగ్గర గుండం వద్ద గావ్ ను ఝుమ్మన్ (ఊరి భోజనము) కార్యక్రమము కలదు కావున క్షత్రియులందరూ విచ్చేసి అన్న ప్రసాదములు స్వీకరించి దేవుని కృపకు పాత్రులు కాగలరని క్షత్రియ సమాజ్ అధ్యక్ష కార్యదర్శులు బచ్చేవాల్ రెడ్డి ప్రకాష్, బారడ్ గంగా మోహన్, కార్యక్రమ కన్వీనర్ షికారి శ్రీనివాస్, కో కన్వీనర్ ధోండి కొబ్బని శ్రీనివాస్ తెలిపారు. గావ్ ను ఝుమ్మన్ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేసి పట్టణంలో గల క్షత్రియుల ఇంటింటికి వెళ్లి బొట్టు పెట్టి ఆహ్వానం పలికే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షత్రియ సమాజ్ ఆధ్వర్యంలో క్షత్రియ యువజన సమాజ్



సహకారంతో గవ్ ను ఝుమ్మన్ కార్యక్రమం క్షత్రియ దాతల సహకారంతో ప్రతి ఏటా శ్రీ దత్త జయంతి మహోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించడం జరుగుతుందని, డిసెంబర్ 4 గురువారం రోజున సాయంత్రం క్షత్రియ బంధువులందరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ సమాజ్ అధ్యక్షులు బచ్చేవాల్ రెడ్డి ప్రకాష్, కార్యదర్శి బారడ్ గంగా మోహన్, కన్వీనర్ షికారి శ్రీనివాస్ కో కన్వీనర్ ధోండి కొబ్బని శ్రీనివాస్, ప్రాంతీయ సమాజ్ సంయుక్త కార్యదర్శి పడాల్ గణేష్, క్షత్రియ సమాజ్ సంయుక్త కార్యదర్శి సంతని విజయ్, యువజన సమాజ్ అధ్యక్షులు సంతోష్, కార్యదర్శి దుమాని నరేష్, సమాజ కార్యవర్గ సభ్యులు డార్లింగ్ రమేష్, సుఖేష్, కర్తన్ రవికుమార్, కర్తన్ నవీన్, డీకే శ్రీహరి, బారడ్ బాలాజీ, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ అధ్యక్షునికి సన్మానం

**- బిజెపి మైనార్టీ జిల్లా అధ్యక్షులు వాజీదు హుస్సేన్**



**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 1 మండల రిపోర్టర్**

గంభీరావుపేట మండల టియూడబ్ల్యూ ఐజేయు అధ్యక్షులు అబ్దుల్ రహీం గారిని సన్మానించారు

# అంగరంగ వైభవంగా కొప్పుల శ్రీకాంత్-పద్మల రిసెప్షన్

**వినాయపురంలో నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీటీసీలు.**



అశ్వారావుపేట మండలం దబ్బాతోగు గ్రామానికి చెందిన కొప్పుల సత్యనారాయణ-సాయి లక్ష్మి దంపతుల కుమారుడు శ్రీకాంత్, పద్మల వివాహ రిసెప్షన్ వేడుక వినాయపురంలో ఆదివారం అత్యంత అంగరంగ వైభవంగా జరిగింది. నూతన దంపతులను ఆశీర్వదించేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ప్రముఖుల ఆశీస్సులు
ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీటీసీలు వేముల భారతి-ప్రతాప్ దంపతులు, వేముల విజయలక్ష్మి-రాము దంపతులు వేదికపైకి వచ్చి వధూవరులు శ్రీకాంత్-పద్మలను ప్రత్యేకంగా ఆశీర్వదించారు. పుష్పగుచ్ఛాలు అందించి, వారి నూతన దాంపత్యజీవితం కలకాలం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా శు భాకాంక్షలు తెలిపారు.బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, గ్రామ ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కొప్పుల సత్యనారాయణ దంపతులు అతిథులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. రిసెప్షన్ వాతావరణం సందడిగా, ఉల్లాసంగా సాగింది.

# గవిచర్లలో 50 మంది బీఆర్ఎస్ కార్యకర్తల కాంగ్రెస్లో చేరిక

**రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురుతుందంటే ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి నమ్మకం**

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 1**



సంగెం మండలం గవిచర్ల గ్రామానికి చెందిన దాదాపు 50 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆదివారం హనుమకొండ భవాని నగర్లో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈ చేరిక కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ మాజీ వార్డు సభ్యుడు పెంతల మోహన్, గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు కొండోజు జగదీశ్లతో పాటు పలువురు ముఖ్య నాయకులు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం వారికి పార్టీ కండువాలు కప్పి ఆత్మీయంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, "రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడం ఖాయం. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ప్రజలే కాంగ్రెస్ వైపు వెళ్లుతున్నారు" అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికి తీసుకెళ్లి, పార్టీ అభ్యర్థుల విజయం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం శ్రమించిన ప్రతి ఒక్కరికీ సరైన గుర్తింపు లభిస్తుందని హామీ ఇచ్చారు. ప్రస్తుతం బీఆర్ఎస్, బీజేపీ నాయకులు కూడా రాజకీయ పరిస్థితులను గమనించి కాంగ్రెస్ వైపే అడుగులు వేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. పాత%-%కొత్త అనే తేడా లేకుండా అందరూ ఐక్యతతో పనిచేస్తే పార్టీ మరింత బలపడుతుందని పేర్కొన్నారు. చేరిక చేసిన వారిలో పెంతల శ్రీనివాస్, సుధాకర్, కర్ణాకర్, సతీష్, మహేష్, బుచ్చిరెడ్డి, సాంబరాజు తదితరులు ఉన్నారు.

# ఆర్కేపీ ఓసీ ఫేజ్-2 చేపట్టేందుకు రంగం సిద్ధం



మందమర్రి ఏరియా రామకృష్ణాపూర్ ఓసీ ఫేజ్-2 చేపట్టేందుకు సింగరేణి యాజమాన్యం రంగం సిద్ధం చేస్తోంది. దీంతో ఈ ప్రాంతానికి మహర్దశ రానుందని ఏరియా ఉన్నతాధికారులు చెబుతున్నారు. సంబంధిత శాఖల అనుమతులు రావడమే ఆలస్యం ఫేజ్-2 పనులు చేపట్టేందుకు సన్నద్ధమవుతున్నారు. ఆర్కేపీ ఓసీపీ ఫేజ్-2 పలు గనుల అనుసంధానంతో ఏర్పాటు కానుంది. ఈ ప్రాంతంలో వతపడిన ఆర్కే-4, ఆర్కే-3, ఆర్కే-2 గనులతో పాటు ఎంకే-4, ఆర్కే-1ఏ గనిని కలుపుకొంటూ ఓసీపీ నిర్మాణం జరగనుంది. ప్రాజెక్టు అనుమతుల కోసం శరవేగంగా కసరత్తు జరుగుతోంది. 2013లో ప్రారంభమైన ఆర్కేపీ ఓసీ ప్రాజెక్టు ద్వారా 2024 నాటికి 16 మి.టన్నుల బొగ్గు వెలికితీశారు. అనంతరం ఫేజ్-2 స్థలాలకు అనుమతులు రాకపోవడంతో గతేడాది ఏప్రిల్లో వసివేశారు. ఎట్టకేలకు ఓసీ ప్రాజెక్టు విస్తరణ వార్తతో స్థానికుల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి.

# విద్యుత్ షాక్ తో పాడి బర్రె రెండు పందులు మృతి..

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 1**



విద్యుత్ షాక్ తో పాడి బర్రె రెండు పందులు మృతి చెందిన ఘటన గంభీరావుపేట మండలంలో చోటు చేసుకుంది, వివరాల్లోకెళ్తే గంభీరావుపేట మండల కేంద్రం చెందిన గంధ్యాడాపు శంకరయ్య తండ్రి కిష్టయ్య(50) సంవత్సరాలు తన బర్రె రోజువారి లాగానే ఊరు పక్కన ఉన్నటువంటి పొలాలలో మేయడానికి వదిలానని కొద్దిసేపటికే అక్కడ ఉన్నటువంటి మకుటం బాబు అనే రైతు పొలం దగ్గర విద్యుత్ వైరు తెగడంతో పాడి గేదే, తో పాటు ఎరుకల నరసయ్య రెండు పందులు మృతి చెందాయని, బర్రె దాదాపు 70 వేల రూపాయలు ఉంటుందని, విద్యుత్ వారి నిర్లక్ష్యంగా మృతి చెందాయని ఆరోపించారు, ప్రభుత్వం ఆదుకోవాలని తెలిపారు

# హైదరాబాదులో మెగా ఫౌండేషన్ శిరిషారెడ్డి ఆధ్వర్యంలో అవార్డు అందుకున్న మణికంఠ కోలాటం గురువు మణికంఠ మాస్టర్

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 1**

మాజీ రాష్ట్రపతి శ్రీ అబ్దుల్ కలాం ప్రతిష్ఠాత్మకమైన ఎక్సెన్స్ గోల్డెన్ అవార్డు గౌరవ సత్కారం ప్రముఖులచే మెగా ఫౌండేషన్ శిరిషారెడ్డి ఆధ్వర్యంలో బిర్లా ఆడిటోరియం హైదరాబాద్ లో అందుకోవడం జరిగింది కష్టేఫలి భగవంతుని ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకుంటూ ఈ కార్యక్రమంలో కోలాటం టీం లీడర్లు పాల్గొన్నారు శ్రీ మణికంఠ నవయుగ కోలాటం బృందం మీ శ్రేయోభిలాషి మణికంఠ మాస్టర్

# మగాళ్లకు కూడా పీరియడ్స్ వస్తే బాధ తెలుస్తుంది

## టీవీ షోలో రష్మిక మందన్న సంచలన కామెంట్స్



ఈ ఏడాది ఇండియన్ సినీ పరిశ్రమలో రష్మిక మందన్నా సందడి ఎక్కువగా కనిపిస్తోంది. నెల, రెండు నెలల గ్యాప్‌లో ఓ సినిమా విడుదల చేస్తూ ప్రేక్షకులను అలరిస్తోంది. ఇప్పటివరకు ఆమె నటించిన నాలుగు సినిమాలు థియేటర్లలో విడుదలై మంచి విజయాన్ని సాధించాయి. గత ఏడాది డిసెంబర్‌లో విడుదలైన 'పుష్ప 2' తో రష్మిక తన సత్తా చాటుకోగా, ఈ ఏడాది 'ఛావా', 'సికందర్', 'కుబేర', 'థామా' చిత్రాలతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇప్పుడు రష్మిక నటించిన తాజా చిత్రం 'ది గర్ల్ ఫ్రెండ్' ఈ నెల 7న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో రష్మిక పలు ప్రమోషనల్ కార్యక్రమాల్లో బిజీగా ఉంది. షోలు, ఇంటర్వ్యూలలో పాల్గొంటూ అభిమానులను అలరిస్తోంది. తాజాగా ఆమె జగపతిబాబు హోస్ట్‌గా రన్ అవుతున్న 'జయమ్ము నిశ్చయమ్మురా' టాక్ షోలో పాల్గొని సందడి చేసింది. ఈ సందర్భంగా రష్మిక తన చిన్ననాటి అనుభవాలను పంచుకుంటూ, స్కూల్ రోజుల్లో జరిగిన ఒక సంఘటనను గుర్తుచేసింది. జగపతిబాబు అడిగిన ప్రశ్నలకు రష్మిక ఇచ్చిన సరదా సమాధానాలు ప్రేక్షకులను అలరించాయి. అంతేకాకుండా, షోలో రష్మిక మహిళలకు సంబంధించిన సమస్యలపై మాట్లాడింది. 'మగాళ్లకు కూడా పీరియడ్స్ వస్తే బాగుండని అనిపించింది. ఆ సమయంలో మహిళలు ఎదుర్కొనే నొప్పి, బాధ ఎలా ఉంటుందో అబ్బాయిలు కూడా అనుభవిస్తే వారికి అర్థం అవుతుందని చెప్పి అందర్నీ ఆకట్టుకుంది. ఆమె మాటలకు జగపతిబాబు, ఆడియెన్స్ ఇద్దరూ చప్పట్లు కొట్టారు. ఇక రష్మిక నటించిన 'ది గర్ల్ ఫ్రెండ్' ఒక ఇంటెన్స్ లవ్ స్టోరీగా తెరకెక్కింది. దీక్షిత్ శెట్టి హీరోగా నటించిన ఈ చిత్రానికి రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించగా, ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహరించారు. గీతా ఆర్ట్స్ సమర్పణలో రూపొందిన ఈ చిత్రంలో ప్రేమకథలోని కొత్త కోణాన్ని చూపించబోతున్నట్లు దర్శకుడు తెలిపారు. ఈ సినిమా చూసిన తర్వాత అమ్మాయిలు తమ లవర్స్ గురించి ఆలోచించేలా ఉంటుందని ఆయన చెప్పడం విశేషం. ప్రస్తుతం రష్మిక మందన్నా 'మైసా' అనే లేడీ ఓరియెంటెడ్ మూవీలో నటిస్తోంది. అదనంగా బాలీవుడ్‌లో ఒక కొత్త ప్రాజెక్ట్‌లోనూ భాగమవుతోంది.

# పెద్దిలో చికిరి చికిరి స్టెప్పులు



రామ్ చరణ్ బుచ్చిబాబు సానా కాంబోలో వస్తున్న పెద్ది సినిమాపై ప్రపంచ వ్యాప్తంగా భారీ అంచనాలు ఉన్న విషయం తెలిసిందే. జాన్వీ కథానాయిక కాగా ఆస్కార్ విన్నర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నాడు. అయితే.. ఈ సినిమా నుంచి అప్డేట్ ఎప్పుడు వస్తుందా అని మెగా అభిమానులు వెయ్యి కళ్లతో ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే వచ్చిన ఫస్ట్ షాట్ వీడియో ప్రపంచ వ్యాప్తంగా తెగ వైరల్ అయింది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శర వేగంగా జరుగుతుండగా ఇటీవలే శ్రీలంకలో ఓ పాట సైతం చిత్రీకరణ పూర్తి చేసుకుని టీం తిరిగి వచ్చింది. వచ్చే మార్చిలో ఈ మూవీ ప్రేక్షకులకు ఎదుటకు రానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ఈ చిత్రం నుంచి ఓక్కొక్కటిగా అప్డేట్ ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. తాజాగా ఈ సినిమా నుంచి పాట రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించిన డైరెక్టర్ బుచ్చి బాబు సానా పాటకు సంబంధించి బుధవారం చిన్నగ్లిమ్స్ రిలీజ్ చేసి నవంబర్ 7, శుక్రవారం రోజున పూర్తి పాటను విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఇందుకోసం బుచ్చిబాబు ఏకంగా ఈ సినిమా సంగీత దర్శకుడు రెహమాన్ నే రంగంలోకి దింపాడు. ఆయనతో తన ఫస్ట్ ఇంటరాక్షన్ గురించి వివరించి చివరకు ఈ సినిమా సాంగ్ సిట్యూవేషన్ చెప్పి ఓ ట్యూన్ అడగడం అయన వెంటనే చికిరి చికిరి అంటూ ఓ ట్యూన్ ఇవ్వడం అంతా చకచకా జరిగిపోయినట్లు చూపించారు. చివర్లో పాట ట్యూన్‌కు తగ్గట్టు రామ్‌చరణ్ వేసిన స్టెప్స్ ను సైతం చూపించి ఒక్కసారిగా పాటపై హైప్ పెంచేశారు.ఈ వీడియో బయటకు వచ్చిన క్షణాల్లోనే రామ్ చరణ్ హుక్ స్టెప్ సోషల్ మీడియాను కమ్మేసింది. రామ్ చరణ్ , మెగా అభిమానులే కాక చాలామంది నెటిజన్లు సైతం ఈ వీడియోకు, ఆ స్టెప్పులకు ఫిదా అవుతున్నారు. రానున్న నెలరోజులు ఈ పాట ఇంటర్నెట్‌ను షేక్ చేస్తుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఎక్కడ చూసినా రామ్ చరణ్ స్టెప్పులే దర్శనమివడం గ్యారంటీ.

## మోహన్ లాల్ తనయుడు ప్రణవ్ లాల్ మూవీ డీఎస్ ఈరే



మలయాళ స్టార్ నటుడు మోహన్‌లాల్ కొడుకు ప్రణవ్ లాల్ చాలా రోజుల తర్వాత నటిస్తున్న తాజా చిత్రం 'డీయస్ ఈరే'. ఈ సినిమాకు బ్రహ్మయుగం దర్శకుడు రాహుల్ సదశివన్ దర్శకత్వం వహించగా మలయాళంలో ఈ చిత్రం అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు ఇదే చిత్రం తెలుగులో నవంబర్ 07న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా తెలుగు ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. మిస్టరీ థ్రిల్లర్‌గా ఈ చిత్రం రాబోతుంది.

## బోర్డర్-2 నుంచి వరుణ్ ధావన్ లుక్ విడుదల

వరుస సినిమాలతో సూపర్ హిట్లు అందుకున్న బాలీవుడ్ నటుడు సన్నీడియోల్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం బోర్డర్ 2. ఈ సినిమాకు సినిమాకు అనురాగ్‌సింగ్ దర్శకత్వం వహించనుండగా.. భూషణ్‌కుమార్, కృష్ణన్ కుమార్ ?, జేపీదత్తా, నిధిదత్తా కలిసి నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో వరుణ్ ధావన్, దిలిజిత్ దోసాంజే, అహాన్ శెట్టి, సోనమ్ బజ్వా తదితరులు కీలక పాత్రల్లో నటించబోతున్నారు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం వచ్చే ఏడాది జనవరి 22న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే ఈ మూవీ నుంచి చిత్రబృందం తాజాగా వరుణ్ ధావన్ ఫస్ట్ లుక్‌ని విడుదల చేసింది. వరుణ్ ధావన్ ఇందులో హోషియర్ సింగ్ దాహియా అనే పాత్రలో కనిపించబోతుండగా ఈ ఫస్ట్ లుక్‌లో వరుణ్ ధావన్ గన్ పట్టుకుని శత్రువులను కాల్చుతున్నట్లు కనిపిస్తుంది.

## రాహుల్ తాళి వ్యాఖ్యలపై దుమారం

అందాల రాక్షసి'తో హీరోగా, చి ల సౌ సినిమాతో దర్శకుడిగా మంచి పేరు సంపాదించుకున్న రాహుల్ రవీంద్రన్ ఇటీవల మంగళ సూత్రం విషయంలో చేసిన కామెంట్లు పెద్ద రచ్చ చేస్తున్నాయి. చూస్తూ ఉంటే సమస్య అంతకంతకు పెరిగేలానే ఉంది. ఇప్పటికే ఆయన భార్య, గాయని చిన్మయి తరుచూ పలు కామెంట్లతో నిత్యం వార్తల్లో నిలుస్తూ ఉన్న సంగతి తెలిసిందే. ఆ ఇష్యూలు అలా ఉండగానే ఇప్పుడు రాహుల్ మాట్లాడిన మాటలు పెద్ద దుమారమే రేపుతున్నాయి. గీతా ఆర్ట్స్ సమర్పణలో రష్మిక మందన్నా కథానాయికగా రాహుల్ రవీంద్రన్ తెరకెక్కించిన చిత్రం 'ది గర్ల్‌ఫ్రెండ్' మరో రెండు రోజుల్లో 7న) విడుదల కానుంది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్న రాహుల్, ఇటీవల ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. పెళ్లి తర్వాత మహిళలు తప్పనిసరిగా మంగళసూత్రం ధరించాలనే ఆచారాన్ని నేను సమర్థించను. అది పూర్తిగా నా భార్య చిన్మయి ఇష్టం. నేను ఎప్పుడూ ఆమెపై బలవంతం చేయలేదు. ఒక మహిళ మెడలో తాళి ఉంటేనే ఆమె పెళ్లయిందని ఎందుకు గుర్తించాలి? మగవాడికి అలాంటి గుర్తు ఉండదు కదా? ఇది లింగ వివక్షలోకి వస్తుంది. సమాన హక్కులు రావాలంటే ఇలాంటి పాత ఆచారాలను ప్రశ్నించాలని చెప్పారు. ఈ వ్యాఖ్యలు వైరల్ అవ్వడంతో సోషల్ మీడియాలో విపరీతమైన స్పందన వస్తోంది. కొంతమంది నెటిజన్లు రాహుల్-చిన్మయి దంపతులను తీవ్రంగా విమర్శిస్తున్నారు.



# రాజశేఖర్ సరసన మరోమారు రమ్యకృష్ణ

యాంగ్రీ మ్యాన్ రాజశేఖర్ ఈమధ్య జోరు పెంచిన విషయం తెల్సిందే. హీరోగానే కాకుండా సపోర్టింగ్ రోల్స్ లో కూడా చేయడం మొదలుపెట్టారు. ఇప్పటికే ఎక్స్ట్రా ఆర్డినరీ మ్యాన్ సినిమాతో ఎంట్రీ ఇచ్చిన రాజశేఖర్ కు అదేమీ ఆశించిన ఫలితాన్ని అందించలేదు. ఇక ప్రస్తుతం బైకర్ సినిమాలో మంచి పాత్ర చేస్తున్నాడు. ఒకపక్క సపోర్టింగ్ రోల్స్ లో నటిస్తూనే ఇంకోపక్క హీరోగా కూడా రాబోతున్నాడు.తాజా సమాచారం ప్రకారం తమిళ్ లో సూపర్ హిట్ అయిన లబ్బరు పందు సినిమాను రీమేక్ చేస్తున్నట్లు తెలుస్తోంది. హరీష్ కళ్యాణ్, దినేష్, శ్వాసిక, సంజన కీలక పాత్రల్లో నటించిన ఈ సినిమా గతేడాది రిలీజ్ అయ్యి భారీ విజయాన్ని అందుకుంది. ఇక ఇదే సినిమా ఓటీటీలో తెలుగు వెర్షన్ లో కూడా రిలీజ్ అయ్యి ఇక్కడ కూడా మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు ఆ సినిమానే రాజశేఖర్ రీమేక్ చేస్తున్నాడు.ఇందులో దినేష్ పాత్రలో రాజశేఖర్ నటిస్తుండగా.. హరీష్ కళ్యాణ్ పాత్రలో విశ్వదేవ్ రాచకొండ నటిస్తున్నాడు. ఇక హీరోయిన్ గా రాజశేఖర్ కుమార్తె శివాని నటిస్తుంది. సినిమా మొత్తానికి హైలైట్ అంటే.. శ్వాసిక పాత్రనే అని చెప్పాలి. క్రికెట్ అంటే పిచ్చి ఉన్న భర్తను.. ఆ పిచ్చి మాన్పించి, అందరి ముందు గౌరవంగా నిలబడాలని, ప్రేమించి పెళ్లి చేసుకొని బయటకు వచ్చాకా.. తన కుటుంబానికి అల్లుడును గొప్పగా చూపించాలని ఆరాటపడే పాత్రలో ఆమె ఎంతో అద్భుతంగా నటించింది. ఆ పాత్ర ఎవరు చేస్తారు అనే డైలమా నేటితో తీరిపోయింది. రాజశేఖర్ భార్యగా శివగామి రమ్యకృష్ణను అనుకుంటున్నట్లు తెలుస్తోంది. ఆ పాత్రకు ఆమె పర్ఫెక్ట్ అని చెప్పొచ్చు. అంతేకాకుండా రాజశేఖర్- రమ్యకృష్ణ జోడీకి సపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. అల్లరి ప్రియుడు లాంటి హిట్ తరువాత వీరిద్దరి కాంబోలో దీర్ఘ సుమంగళీ భవ, బలరామ కృష్ణులు సినిమాలు వచ్చాయి. 1998 తరువాత ఈ జంట మళ్లీ కలిసి కనిపించలేదు. దాదాపు 27 ఏళ్ళ తరువాత మరోసారి ఈ జంట ఈ రీమేక్ తో కలవనున్నారు. అప్పటి కెమిస్ట్రీ ఇప్పుడు కూడా వర్క్ అవుతూ అవుతుందని అంటున్నారు.

# పట్టాలకెక్కనున్న జైహనుమాన్



తేజా సజ్జా హీరోగా ప్రశాంత్ వర్మ తెరకెక్కించిన 'హనుమాన్' కి సీక్వెల్‌గా 'జై హనుమాన్' చిత్రాన్ని ప్రకటించారు దర్శకుడు ప్రశాంత్. ఇందులో ప్రధాన పాత్రలో కన్నడ స్టార్ నటుడు రిషబ్ శెట్టి పోషించనున్నారు. ఈ సినిమాను అనౌన్స్ చేసి చాలా కాలమే అయింది. దీనికి సంబంధించి రిషబ్ లుక్‌ను కూడా విడుదల చేశారు. కానీ ఇంకా కార్యరూపం దాల్చలేదు. అయితే రిషబ్ బిజీగా ఉండటం, డేట్స్ కుదరక ఈ సినిమా ఇంకా సెట్స్ మీదకి వెళ్లలేదని టాక్. తాజా సమాచారం ప్రకారం ఈ చిత్రం పట్టాలెక్కేందుకు సిద్ధమైనట్లు తెలిసింది. వచ్చే ఏడాది జనవరి నుంచి రిషబ్ వరుసగా ఐదారు నెలలు ప్రశాంత్ వర్మకి కాల్షీట్స్ ఇచ్చినట్లు చిత్ర బృంద నుంచి సమాచారం అందింది. ఈ చిత్రం కోసం ఎదురుచూస్తున్న అభిమానులకు ఇది శుభవా అవుతుంది.అయితే ఈ సినిమా డిలే అవ్వడానికి దర్శకుడు ప్రశాంత్ వర్మ, ÷-రెమ్ ప ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత నిరంజన్ రెడ్డితో ఉన్న విభేదాలు, ఆర్థిక లావాదేవీలు కూడా ఓ కారణమని తెలుస్తుంది. అయితే దర్శకనిర్మాతలు ఇద్దరు ఆ రచ్చను ఫిల్మ్‌ఛాంబర్‌లో పెట్టారు వారే ఇష్యూకి సొల్యూషన్ ఇస్తారని దర్శకుడు ఇటీవల ఓ లేఖ ద్వారా తెలిపారు.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com